గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 10-03-2023

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-03-10 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2023-03-11 | 2023-03-12 | 2023-03-13 | 2023-03-14 | 2023-03-15 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.7 | 33.1 | 33.4 | 33.8 | 34.1 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 18.5 | 18.2 | 18.4 | 18.1 | 17.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 77 | 72 | 76 | 74 | 80 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 53 | 50 | 46 | 48 | 45 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7.0 | 7.0 | 7.0 | 7.0 | 9.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 70 | 80 | 110 | 120 | 140 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 2 | 3 | 2 | 3 | 2 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 32-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 17-19 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున అన్ని పంటలలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా థయోమిథాక్సాం @ 0.2 గ్రా. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుత వాతావరణంలో వరిలో మెడవిరుపు తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణకు ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణంలో వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా. /లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) క్లోరంత్రనిలిప్రోల్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉక్కపోతతో కూడిన వాతావరణం వుండే అవకాశం ఉన్నందున పక్వ దశలో వున్న వరిలో సుడిదోమ ఆశించే |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | అవకాశం వుంది. నివారణగా మొక్కలకు గాలి, వెలుతురు తగిలేల పాయలు తీసి బుప్రొఫెజిన్ @ 1.5 మి.లీ. (లేక) ఇతోఫెన్ ప్రాక్స్ @ 2 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేయాలి. |
| చెరుకుగడ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు చేరకులో కాండం తొలుచు పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఆలస్యంగా వచ్చిన పిలకలను తీసివేసి మురుగు నీటిపారుదల సౌకర్యం ఉండేలా చూడాలి. • ట్రైకోగ్రామ ఖిలోనిన్ గుడ్డు పరాన్నజీవిని ఎకరాకు 20,000 చొ.న 120 రోజుల నుండి ప్రతి 7-10 రోజుల వ్యవధిలో 6-8 సార్లు పైరులో వదలాలి. • మొక్క క్రింద ఎండుటాకులను రెలచి క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | • ప్రస్తుతం మిరప పంటలో పైముడుత మరియు లోముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జొలాన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మామిడి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మామిడి పంటలో తేనెమంచు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉంది. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మామిడిలో తామర పురుగుల ఉధృతి అధికమయ్యేందుకు అనుకూలం. నివారణగా అజాడిరక్టిన్ 1500 పి.పి.ఎం. 2 మి.లీ. (లేక) వేప నూనె 10 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నందున 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు చొ.న తోటలకి నీరు అందించాలి. దీని వలన పిందె పెరుగుదల బాగా వుండి పిందె రాలుట తగ్గుతుంది. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పిందె రాలుట అధికంగా ఉన్నట్లయితే నివారణగా ప్లానోఫిక్స్ 1 మి.లీ./ 4.5 లీ. నీటికి చొ.న కలిపి మొగ్గ మరియు పూతపై పిచికారి చేసుకోవాలి. |
| కస్తూరి మెలోన్ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు దోస మరియు పుచ్చ పంటలలో తామర పురుగులు ఆశించి వైరస్ తెగుళ్ళు వ్యాపింపజేసే అవకాశం వుంది. తామర పురుగుల నివారణగా స్పైనోసాడ్ 0.35 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయతొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం ఉంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |